స్వాగతం - సుస్వాగతం



టి.డి.పి. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు



బడేటి రాధాకృష్ణయ్య (చంటి)
ఏలూరు నియోజకవర్గం

చింతమనేని ప్రభాకర్
దెందులూరు నియోజకవర్గం

సొంగా రోషన్ కుమార్
చింతలపూడి నియోజకవర్గం

కొలుసు పార్థసారధి
నూజివీడు నియోజకవర్గం

బొరగం శ్రీనివాస్
పోలవరం నియోజకవర్గం



జనసేన, బి.జె.పి. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు



పత్సమట్ల ధర్మరాజు
ఉంగుటూరు నియోజకవర్గం (జనసేన)

డా. కామినేని శ్రీనివాస్
కైకలూరు నియోజకవర్గం (బి.జె.పి)

చిర్రి బాలరాజు
పోలవరం నియోజకవర్గం (జనసేన)

రెడ్డి అప్పలనాయుడు
ఏలూరు నియోజకవర్గం (జనసేన)

మేకా ఈశ్వరయ్య
చింతలపూడి నియోజకవర్గం (జనసేన)

ఘంటసాల లక్ష్మి
దెందులూరు నియోజకవర్గం (జనసేన)

బర్మా ఫణిబాబు
నూజివీడు నియోజకవర్గం (జనసేన)



ఏలూరు లోక్ సభ నియోజకవర్గానికి టి.డి.పి, బి.జె.పి, జనసేన పార్టీలు
బలపరచిన ఉమ్మడి అభ్యర్థి

శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గారు

నేడు సోమవారం ఏలూరులోని టి.డి.పి జిల్లా కార్యాలయానికి
విచ్చేయుచున్న సందర్భంగా స్వాగతం - సుస్వాగతం
ఉదయం 10 గం॥ల నుండి 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు,
కార్యకర్తలతో పరిచయ కార్యక్రమము. ఈ కార్యక్రమానికి టి.డి.పి, జనసేన,
బి.జె.పికి చెందిన నేతలు, కార్యకర్తలకు సాదర పూర్వక సుస్వాగతం

శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గారు
ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ
టి.డి.పి. జనసేన, బి.జె.పి. ఉమ్మడి అభ్యర్థి

తెలుగుదేశం పార్టీ - ఏలూరు జిల్లా


ముదినేపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అపూర్వ సమ్మేళనం


రిటైర్డ్ టీచర్‌కు సత్కారం

ముదినేపల్లి, మార్చి 24 : ముదినేపల్లి జిల్లా పరిషత్ హైస్కూలు 1983-84 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ బ్యాచ్‌కు 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక వికాస్ కళాశాల ఆవరణలో సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వారు చాలా కాలం తర్వాత కలుసుకుని నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. అప్పట్లో టీచర్‌గా పని చేసి రిటైరైన అన్నవరానికి చెందిన కొత్తూరు స్నేహలతను , 98 ఏళ్ల వయస్సున్న మరో రిటైర్డ్ టీచర్ శేషారత్నంను విజయవాడలో ఆయన ఇంటికి వెళ్లి సత్కరించారు. అమెరికాలో స్థిరపడిన రావెళ్ల ప్రసన్న అనే పూర్వ విద్యార్థిని కూడా పాల్గొనటం విశేషం.

పెదగొన్నూరులో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



ముదినేపల్లి, మార్చి 24 : వందలాది మంది భక్తుల జయ జయధ్వానాలు, మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ముదినేపల్లి మండలం పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంలో ఆదివారం ఉదయం రామాలయ ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. యాజ్ఞీకుడు రాంపల్లి సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆలయంలో విగ్రహాలతోపాటు వినాయక, సాయిబాబా విగ్రహాలను వీరంకి చక్రపాణి, పరసా పెద సత్యనారాయణ, పరసా ఏసు దంపతులు ప్రతిష్ఠించి ఆలయ శిఖర ప్రతిష్ఠ జరిపారు. అనంతరం శాంతి కల్యాణం, అన్నసమారాధన జరిగింది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు దంపతులు, ఏపీ స్వచ్ఛాంధ్ర మిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావు, టీడీపీ నాయకులు కొడాలి వినోద్, వీరమల్లు నరసింహారావు, పరసా ఏడుకొండలు, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తదితరులు పూజలు చేశారు.

ఘనంగా గంగాదేవి జాతర



కలిదిండి, మార్చి 24 : సానారుద్రవరంలో పెద్ద గంగాదేవి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని మేళతాళాలతో ఊరేగించారు. మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, సర్పంచ్ నున్న రాజేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ భగవాన్లు, ఎంపీటీసీ మహాలక్ష్మి పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహ స్వామికి చందనోత్సవం



కైకలూరు, మార్చి 24: వరహాపట్నం లక్ష్మీనృసింహ స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారికి చందనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నృశింహయాగం, సింహ వాహనంపై రథోత్సవం ఘనంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విచిత్ర వేషధారణలు, బ్యాండు మేళాలతో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

అమృతేశ్వరస్వామి రథోత్సవం



ముదినేపల్లి రూరల్, మార్చి 24: సింగరాయపాలెంలో అమృతేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇన్‌చార్జ్ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

క్రైం కార్నర్

ఆక్వా మందుల గోదాములో అగ్నిప్రమాదం

రూ.5 లక్షలు ఆస్తినష్టం



కైకలూరు, మార్చి 24: ఆక్వా మందుల గోదాములో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. శనివారం అర్ధరాత్రి కైకలూరు నీలం సంజీవరెడ్డి మార్కెట్లోని 'ఏ టూ జడ్' ఆక్వా మందుల గోదాంలో మంటలు వ్యాపించాయి. సమీపాన ఉన్న ప్రజలు ఇది గమనించి షాపు యజమాని దృష్టికి తీసుకువెళ్లగా వారు మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి మంటలను అదుపు చేశారు. అప్పటికే సుమారు రూ.5 లక్షల విలువైన మందులు దగ్ధమైనట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

బుసక రవాణా టిప్పర్ల స్వాధీనం



ముదినేపల్లి, మార్చి 24 : ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు నుంచి బుసక రవాణా చేస్తున్న నాలుగు టిప్పర్లను ఆదివారం తెల్లవారు జామున రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తమ గ్రామంలో అనధికారికంగా బుసక తవ్వకాలు నిర్వహిస్తూ ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని బొమ్మినంపాడుకు చెందిన వ్యక్తులు ఫోన్ చేయగా, వెంటనే స్పందించిన తహసీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి ఆదేశాల మేరకు వీఆర్వో సుబ్రహ్మణ్యం బుసక రవాణా చేస్తున్న టిప్పర్లను స్వాధీనం చేసుకుని ముదినేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉంచారు.

బ్యాటరీ దొంగల ముఠా గుట్టురట్టు

ఆగిరిపల్లి, మార్చి 24: ఆగిరిపల్లి మండలంలో సెల్‌ఫోన్ టవర్లకు ఉపయోగపడే బ్యాటరీల దొంగల గుట్టు రట్టు అయింది. హైస్కూల్ వద్ద ఆగిరిపల్లి ఎస్సై సురేంద్రబాబు నిర్వహించిన సాధారణ తనిఖీలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఆటోలో బ్యాటరీలు తీసుకువెళుతుండగా పోలీసులకు అనుమానం కలిగి ప్రశ్నించడంతో శుక్రవారం ఆగిరిపల్లి బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ వద్ద 18 బ్యాటరీలు దొంగిలించినట్లు, శనివారం వట్టిగుడిపాడు ఎయిర్‌టెల్ సెల్ టవర్ వద్ద నాలుగు బ్యాటరీలు దొంగిలించి నట్లు నలుగురు నిందితులు ఒప్పుకున్నారు. దొంగిలించిన బ్యాటరీల విలువ రూ. 1.15 లక్షలు ఉంటుందని ఆగిరిపల్లి ఎస్సై సురేంద్రబాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రేత అరెస్టు

ముసునూరు, మార్చి 24: మండలంలోని చింతలవల్లిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ముసునూరు పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పల్లగాని హనుమంతరావు అనే వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా దాడిచేసినట్లు ఎస్ఐ పి.వాసు తెలిపారు. హనుమంతరావును అదుపులోకి తీసుకుని, అతని నుంచి రూ. 750 విలువగల ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నోటీసులతో సరా..!

- అక్రమ కట్టడాల తొలగింపులో జాప్యమేల?
- ప్రభుత్వ భూములు కాపాడాలంటున్న స్థానికులు


రమణక్కపేట పంచాయితీ స్థలంలో అక్రమ కట్టడం

ముసునూరు, మార్చి 24: మండలంలోని రమణక్కపేట పంచాయతీ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆక్రమణదారులకు నోటీసులు జారీచేసి రోజులు గడుస్తున్నా నేటికీ అక్రమ కట్టడాల తొలగింపు, స్థలాల స్వాధీనానికి చర్యలు శూన్యం. అధికార పార్టీ నాయకుల చెప్పుచేతుల్లో అధికారులు నడుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్‌యస్ నంబర్ 162-15లో రెండున్నర సెంట్లు పంచాయితీ స్థలాన్ని ఒక వ్యక్తి అక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. అలాగే ఆర్‌యస్ నెంబర్ 258-1లో ఉన్న పంచాయితీకి చెందిన కోమటి కుంట చెరువులో 0.20 సెంట్లు భూమిని ఒకరు ఆక్రమించి రేకుల షెడ్ నిర్మిస్తున్నారు. ఈ రెండు ఆక్రమణలపై స్థానికులు స్పందనలో ఫిర్యాదు చేయగా, 15 రోజుల క్రితం ఎంపీడీవో పద్మావతిదేవి ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. తక్షణమే నిర్మాణాలను ఆపివేయాలని, మూడురోజుల్లో అక్రమ కట్టడాలు తొలగించకుంటే తామే తొలగిస్తామని నోటీసులు సైతం ఏర్పాటు చేశారు. అయితే నేటికి 15 రోజులు గడుస్తున్న ఈ ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోకపోడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్ఎస్ నంబర్ 86లో గల రెవెన్యూ వాగు పోరంబోకు 1.80 ఎకరాల భూమిని ఒకరు మూడేళ్ళ కిత్రం ఆక్రమించుకుని, రేకుల షెడ్ వేశారు. దీనిపై తహసీల్దార్ దాసరి సుధ సర్వేచేసి, అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించి ఆక్రమణదారుడికి నోటీసులు జారీ చేశారు. అయిన పంచాయతీ పరిధిలో ఉన్న ఈ భూమిని సంబంధిత అధికారులు నేటికీ స్వాధీనం చేసుకోలేదు. ఆక్రమణలను గురైన భూమిని వెంటనే స్వాధీనం చేసుకునేలా కలెక్టర్ చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఆక్రమణలను తొలగిస్తాం

రమణక్కపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఆక్రమణలను త్వరలోనే తొలిగిస్తాం. పంచాయతీ స్థలాలను ఆక్రమిస్తున్న వారికి నోటీసులిచ్చి, కట్టడాలను నిలిపివేశాం. రెవెన్యూ పోరంబోకు భూమి ఆక్రమణదారుడు కోర్టుకు వెళ్ళాడు. సంబంధిత రికార్డును ఇవ్వాలని ఆదేశించాం. ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- ఏఎన్‌వీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, రమణక్కపేట.



రమణక్కపేట పంచాయతీ స్థలంలో ఇంటి నిర్మాణం (ఇన్‌సెట్) రెవెన్యూ స్థలంలో రేకుల షెడ్డు

పారిశ్రామికాభివృద్ధికి చంద్రబాబు సీఎం కావాలి

- నూజివీడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారథి

నూజివీడు, మార్చి 24: సార్వత్రిక ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్‌లోని నూజివీడు వాసులతో నూజివీడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం జగన్ కొత్త పరిశ్రమలను తేలేదు సరికదా ఉన్న పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేశారని, ఇందుకు ఉదాహరణ నూజివీడు నియోజకవర్గం పక్కనే ఉన్న మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌ను చెప్పవచ్చన్నారు. ఇక నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, చుట్టూ ఉన్న నియోజకవర్గాలు అభివృద్ధి అవుతోంటే ఇక్కడమాత్రం జమిందారీ కాలంనాటి రహదారులతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల నిలిపివేసినా స్థానిక ఎమ్మెల్యే కనీసం మాట్లాడలేదని, టిడ్కో లబ్ధిదారులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా ప్రతాప్ స్పందించకపోవడం నూజివీడు నియోజకవర్గం చేసుకున్న దురదృష్టమన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి ఆరునెలల్లో చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేసి రైతులకు సాగునీరందేలా చర్యలు చేపడతానన్నారు. నూజివీడులో రహదారులు, పారిశ్రామిక అభివృద్ధికి చర్యలు చేపడతానని ఆరు నెలల్లో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. నూజివీడు నియోజకవర్గ టీడీపీ నాయకుడు నూతక్కి వేణుగోపాలరావుతో పాటు పలువురు నాయకులు, హైదరాబాద్‌లో స్థిరపడిన నూజివీడు నియోజకవర్గ వాసులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులకు రక్షణేదీ?

జగన్‌రెడ్డి-2022లో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలైతే పర్యావసానం ఏమిటో కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో జరిగిన సంఘటన ఉదాహరణ అని నూజివీడు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారసత్వంగా వస్తున్న భూమిని అమ్ముకుని అప్పులు తీర్చుకుందామనుకున్న సాధారణ పేద రైతు భూమి అమ్ముకునే సమయానికి రికార్డులు తారుమారు అవ్వడంతో మన స్థానానికి గుర్రై మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం దారుణమన్నారు. భూ హక్కులను అధికారులు నిర్ణయించలేరని, న్యాయస్థానాలు మాత్రమే తేల్చగలవని, సుప్రీం కోర్టు, వివిధ కోర్టులు ఇచ్చిన తీర్పులను పెడచెవిన పెట్టడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయాలంటే చంద్రబాబును సీఎం చేయాలన్నారు.


ఏలూరు కూటమి ఎంపీ అభ్యర్థి మహేష్‌తో ముదినేపల్లి జనసేన నేతలు

పుట్టా మహేష్‌ను కలసిన జనసేన నేతలు

ముదినేపల్లి, మార్చి 24 : ఏలూరు లోక్‌సభ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌ను ఆదివారం జనసేన నాయకులు కలసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. కైకలూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బీవీ రావు నాయకత్వంలో పార్టీ ముదినేపల్లి మండల గౌరవాధ్యక్షుడు పోకల దేవేంద్ర గోపాలకృష్ణ, కార్యదర్శి నాగదేసి గణేష్‌బాబు, నాయకులు నర్రా ప్రభు, భట్రాజు సాయి తదితరులు మహేష్‌ను విజయవాడలో కలసి అభినందించారు.

కూటమి విజయం తథ్యం : మాగంటి

ముదినేపల్లి, మార్చి 24 : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి విజయం తథ్యమని మాజీ ఎంపీ మాగంటి బాబు స్పష్టం చేశారు. విశ్వనాద్రిపాలెంలో ఆదివారం రామాలయ ప్రతిష్ఠోత్సవంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దన్నారు. ఐదేళ్లుగా అభివృద్ధి జాడ లేకుండా పోయిందని, అన్ని వర్గాల్లోనూ వైసీపీ పాలనపై అసంతృప్తి నెలకొందని, మూడు పార్టీల కార్యకర్తలు సమష్టి కృషితో కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చలసాని జగన్మోహనరావు, టీడీపీ నాయకులు కొత్తూరు విఠల్, పరసా విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


కూటమిలో చేరిన వైసీపీ నాయకులతో కామినేని


నూజివీడు 32వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర విధ్వంసకుడు జగన్‌ను సాగనంపాలి : కామినేని

కలిదిండి, మార్చి 24 : రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్‌ను సాగ నంపాలని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కలిదిండిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశారని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకపోవటంతో సాగు, తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. రోడ్లు గుంతలు పడి అధ్వానంగా ఉన్నా మరమ్మతులు చేయకపోవటం దారుణమన్నారు. చేపలు, రొయ్యలను గిట్టుబాటు ధర లేనప్పటికీ విద్యుత్ ఛార్జీలు పెంచటంతో ఆక్వా రైతులు నష్టపోతున్నారన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపునకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, తాడినాడ బాబు, మాజీ జడ్పీటీసీ నున్న రమాదేవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, నాయకులు చిట్టూరి రవీంద్ర, తేరా రమేష్, జనసేన నాయకులు నల్లగోపుల చలపతిరావు, కొల్లి బాబీ, బీజేపీ నాయకులు పేటేటి సత్యనారాయణ, పైడిపాటి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

300 మంది చేరిక..

వైసీపీ నాయకులు పోసిన పాపారావు గౌడ్, గొరిపర్తి సుబ్బారావు, చిట్టూరి సత్యనారాయణ, తట్టుగోళ్ల నాంచారయ్య, జక్కుల విజయ్ కుమార్‌లు 300 మంది కార్యకర్తలతో కూటమిలో చేరారు. వారందరికీ టీడీపీ మాజీ అధ్యక్షులు పోకల జోగిరాజు, జనసేన నాయకుడు నల్లగోపుల చలపతిరావు, బీజేపీ నాయకుడు పైడిపాటి శివశంకర్‌లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కూటమిలో చేరిన వారందరికీ కామినేని అభినందనలు తెలిపారు.

టీడీపీతోనే భావితరాలకు భవిత..

నూజివీడు టౌన్: భావితరాలకు మంచి భవిష్యత్తు కోసం సీఎంగా చంద్రబాబును, నూజివీడు ఎమ్మెల్యేగా పార్థసారథిని గెలిపించుకోవాలంటూ నూజివీడులో మాజీ కౌన్సిలర్ గొల్లు దుర్గాదేవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. 32వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఆమె వార్డు టీడీపీ అధ్యక్షులు వాకా రాంబాబు ఆధ్వర్యంలో ప్రచారంనిర్వహించారు. టీడీపీ నాయకులు గౌసియా బేగం, దుర్గ, జనసేన నాయకులు తాళం చెన్నారావు, జొన్నాడ సతీష్, బండారు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ముద్దరబోయిన విమర్శలు మానాలి

ముసునూరు, మార్చి 24: తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ నాయకులపై మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శలు మానుకోవాలని టీడీపీ నాయకులు హితవు పలికారు. గుడిపాడులో ఆదివారం విలేకర్ల సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి గంగారామ్, మనిముక్కు సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దె రఘుబాబు మాట్లాడుతూ టీడీపీ, చంద్రబాబు, లోకేశ్, పార్థసారథిలను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు చేయడం ముద్దరబోయినకు సరికాదన్నారు. గన్నవరంలో ఓడిపోయిన మీకు 2014లో నూజివీడు టీడీపీ ఇన్‌చార్జ్ ఇచ్చి, రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినా ఓడిపోయారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలనే ఉద్దేశంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే నూజివీడు టిక్కెట్ అధిష్ఠానం ఇచ్చిందన్నారు. సీనియర్ నాయకులకు సైతం సీట్లు రాలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. నాయకులు కొల్లి కృష్ణయ్య, మందలపు మురళీ, నూర్ బాషా రంగావలి, మందలపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తపనా చౌదరికి టిక్కెట్ ఇవ్వాలి



నూజివీడు టౌన్, మార్చి 24: ఏలూరు ఎంపీ టిక్కెట్ బీజేపీ తరఫున గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపనా చౌదరి)కి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ నూజివీడు మండల శాఖ తీర్మానించింది. గొల్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు గోగినేని శ్రీనివాసకుమార్ అప్పారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏలూరు ఎంపీ సీటును కడప జిల్లాకు చెందిన పుట్టా మహేష్‌యాదవ్‌కు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో నూజివీడు నియోజకవర్గంలోని కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురయ్యారన్నారు. ఏలూరు జిల్లాలో బీజేపీని సంస్థాగతంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపనా చౌదరి బలోపేతం చేశారని, ఈ నేపథ్యంలో ఆయనకే టిక్కెట్ ఇవ్వాలని కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి పంపుతున్నట్లు తెలిపారు.

నాయకుల వల్లే ఓడిపోయా : ముద్దరబోయిన

ఆగిరిపల్లి, మార్చి 24: పేద, బడుగు, బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆయా వర్గాలు తనను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన కోరారు. ఆగిరిపల్లిలో ఆత్మీయ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తాను ఓడిపోయింది కార్యకర్తల వల్ల కాదని, వెనుక ఉన్న నాయకుల వల్ల అని ఆ నాయకులు ఇప్పుడు వచ్చిన కొత్తనేతకు కూడా పంగనామాలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

వ్యసనాలు వీడితే క్షయ దూరం



దిగవల్లి పీహెచ్‌సీ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నూజివీడు టౌన్, మార్చి 24: ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిగవల్లి పీహెచ్‌సీలో ఆదివారం అవగాహన కార్యక్రమం, ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దిగవల్లి పీహెచ్‌సీ వైద్య అధికారి ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ధూమపానం, గుట్కా సేవనంతో క్షయవ్యాధి సంక్రమిస్తుందని, దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మూడు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉంటే క్షయగా అనుమానించి దగ్గర్లోని పీహెచ్‌సీని సందర్శించి వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. సీహెచ్‌వో షేక్ దావలీ, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రమణక్కపేటలో వైద్య సిబ్బంది ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు డాక్టర్ కరీముల్లా మాట్లాడుతూ రెండు వారాలుగా దగ్గు రావడం, బరువు తగ్గడం, రాత్రి పూట జ్వరం రావడం క్షయ వ్యాధి లక్షణాలని, వీరు తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కళ్లె, ఎక్సరే పరీక్షలు చేసిన తరువాత వ్యాధి ఉందని తేలితే ప్రభుత్వమే ఆరు నెలలు ఉచితంగా మందులు ఇస్తుందని వైద్యులు వివరించారు. ర్యాలీలో రమణక్కపేట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పోలవరంలో మట్టల ఊరేగింపు


అటపాకలో మట్టలతో ఊరేగింపు


మండవల్లి మండలం అల్లినగరంలో మట్టల ఆదివారం వేడుకలు

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

నూజివీడు టౌన్, మార్చి 24:నూజివీడులో మట్టల ఆదివారంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చర్చిల నుంచి విశ్వాసులు, చిన్నారులు మట్టలు చేతబట్టి పురవీధుల్లో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.

చాట్రాయి: మట్టల ఆదివారం సందర్భంగా మండలంలో చర్చి ఫాదర్లు, పాస్టర్ల ఆధ్వర్యంలో క్రైస్తవులు ఊరేగింపు నిర్వహించారు. క్రైస్తవులు, విశ్వాసులు ఈత మట్టలు చేతబట్టి ఏసు క్రీస్తు గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులు జరిపారు. పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

ముసునూరు: మండలంలో క్రైస్తవులు ఉదయం చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. ముసునూరు రక్షణ సైన్యం చర్చి పాస్టర్ కెప్టెన్ ఎం.రాజు దంపతుల ఆధ్వర్యంలో యువకులు, చిన్నారులు, సంఘస్థులు ఈత మట్టలు చేతభూని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మట్టల ఆదివారం ప్రాముఖ్యతను విశ్వాసులకు వివరించారు. అలాగే చింతలవల్లి, గోపవరం, చెక్కపల్లి, వేల్పుచర్ల, రమణక్కపేట తదితర గ్రామాల్లో ఉన్న ఆర్‌సీఎం, సీఎస్ఐ, బెరాక, లూథరన్ తదితర ప్రార్థనా మందిరాల్లో పార్థనలు చేసి, ర్యాలీలు నిర్వహించారు.

కైకలూరు నియోజకవర్గంలో...

కైకలూరు, మార్చి 24: క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం కైకలూరు మండలంలోని గ్రామాల్లో ఈత మట్టలకు పూలు అలంకరించి పురవీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా చర్చిల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అటపాక శివారు జాన్‌పేటలోని సీఎస్ఐ చర్చిలో ఈ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల వెంట పిల్లలు, పెద్దలు ఈతమట్టలు పట్టుకుని ప్రదర్శన చేశారు.

ముదినేపల్లి: ముదినేపల్లిలో ఆర్సీఎం చర్చి ఫాదర్ మరియన్న ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ర్యాలీ జరుగ్గా, పాస్టర్లు విజయకుమార్, కటికల ప్రభుదాసు, గోళ్ల రాజ్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో కొరగుంటపాలెం, పెయ్యేరు, అల్లూరు, పెదగొన్నూరు. విశ్వనాదద్రిపాలెం గ్రామాల్లో మట్టల ఆదివారం జరిపారు.

కలిదిండి: కలిదిండి, గుర్వాయిపాలెం, భాస్కరరావుపేటలో క్రైస్తవులు మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈత మట్టలను చేత పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఏసుక్రీస్తును స్తుతిస్తూ గీతాలాపన చేశారు. యెరూసలేములో ఏసుక్రీస్తు గాడిదపై ఎక్కి వెళ్తున్న సమయంలో చిన్నలు, పెద్దలు ఈత మట్టలు చేతపట్టుకుని దావీదు కుమారుడికి జయం అంటూ నిర్వహించిన మట్టల ఆదివార కార్యక్రమాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా మట్టల ఆదివారం నిర్వహిస్తున్నట్టు దైవ సేవకులు వివరించారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మండవల్లి: మండవల్లి మండలం అల్లినగరం గ్రామంలో ఆదివారం మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పచ్చని ఈత ఆకులను పట్టుకుని వాటిని రంగు రంగుల పూలతో అలంకరించి గ్రామంలో ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
7
సోమవారం 25 మార్చి 2024

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం: 38.0
కనిష్ఠం: 22.0

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6:25 (సోమ)
సహరి : 4:43 (మంగళ)

ఇదేం ఉపాధి..?

- ఆరు వారాలుగా చెల్లింపుల నిలిపివేత
- జిల్లాలో వేతన బకాయిలు రూ.4 కోట్లు

ఏలూరు రూరల్, మార్చి 24 : జిల్లాలో ఉపాధి హామీ వేతనదారుల పరిస్థితి దయనీయంగా మారింది. పనులు చేస్తున్నా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి కాదు రెండుకాదు ఆరు వారాలుగా వేతనాలు చెల్లింపులు జరగడం లేదు. వారాల తరబడి బకాయి వేతనాలు చెల్లించకపోతే ఎలా బతకాలని వారు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో 22 మండలాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. వారానికి ఒకసారి వేతనాలు చెల్లింపులు జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఆరు వారాలుగా వేతనాలు అందకపోవడంతో వేతన దారులు అవస్థలు పడుతున్నారు. సుమారు రూ.4 కోట్ల మేర వేతన బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది సంక్రాంతి తర్వాత పూర్తిగా చెల్లింపులు నిలిచిపోయాయి. దీనిపై ఉపాధి, పర్యవేక్షణ సిబ్బంది, అధికారులు కూడా ఏమి చెప్పలేకపోతున్నారు.


శిశుగృహ సందర్శన



ఏలూరు కలెక్టరేట్, మార్చి 24 : ఏలూరులోని శిశుగృహను రాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ ఎడాప్షన్ రీసోర్స్ అథారిటీ (కారా), న్యూఢిల్లీ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, ఆంధ్రప్రదేశ్ కన్సల్టెంట్ అభిసారిక సందర్శించారు. శిశుగృహలో పిల్లల వ్యక్తిగత వివరాలను తెలుసుకున్నారు. కేరింగ్స్ వెబ్ పోర్టల్‌లో వారి వివరాలను పరిశీలించి, దత్తత ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మేజిస్ట్రేట్ హోదాలో నియమ నిబంధనల ప్రకారం దత్తత ప్రక్రియ పూర్తి చేయడాన్ని వారు అభినందించారు. శిశుగృహ పరిసరాలను పరిశీలించి మొక్కలు నాటారు. అనంతరం దెందులూరులోని బాలసదన్‌ను సందర్శించారు. ఐసీడీఎస్ పీడీ కె.వి.ఎల్ పద్మావతి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి సీహెచ్ సూర్యచక్రవేణి, బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్ ఆమె వెంట ఉన్నారు.

నరసాపురం బీజేపీ ఎంపీ అభ్యర్థిగా..

వర్మకే చాన్స్



- ట్రిబుల్ ఆర్‌కు రాకపోవడంతో అభిమానుల నిరాశ
- కైకలూరు నుంచి కామినేనికే అవకాశం
- అధికారికంగా నేడో.. రేపో ప్రకటన

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఏలూరు, నరసాపురం లోక్‌సభ స్థానాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయ్యింది. నరసాపురం లోక్‌సభ బీజేపీ అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేసినట్లు పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. కైకలూరు బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ కామినేని శ్రీనివాసరావు పేరు దాదాపు ఖరారైంది. సోమవారం అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక జనసేన నుంచి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధికారికంగా ప్రకటించింది. నరసాపురం లోక్‌సభ నుంచి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బీజేపీ పక్షాన రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నేత భూపతిరాజు శ్రీనివాస వర్మ అభ్యర్థిత్వాన్ని ఆదివారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. ఈ స్థానం నుంచి పోటీకి నేతలు వర్మ, పాకా సత్యనారాయణ తదితరులు దరఖాస్తు చేసుకున్నారు. చివరకు సాధారణ కార్యకర్త నుంచి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగిన శ్రీనివాసవర్మకు చాన్స్ ఇచ్చారు. సాధారణ కార్యకర్త గుర్తింపు ఇదే నిదర్శనమని, అందరిని కలుపుకుని పోవడం ద్వారా కచ్చితంగా నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందడం ఖాయమని శ్రీనివాసవర్మ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.

రఘురామకు నిరాశ

నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి తాను పొత్తులో భాగంగా ఏ పార్టీ అయినా పోటీ చేయడం ఖాయమని సిట్టింగ్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు విశ్వాసంతో ఉన్నారు. ఆయన పోటీ ఖాయమని కొందరు పందేలకు సైతం దిగారు. చివరి వరకు ఢిల్లీ బీజేపీ పెద్దలు రఘురామ వైపే ఉంటారని అందరూ భావించారు. దీనికి విరుద్ధంగా ఆయనకు పార్టీ పరంగా పోటీ చేసే అవకాశం చేజారింది. నరసాపురం పోటీకి తనకు అవకాశం రాకుండా సీఎం జగన్ అడ్డుపడ్డారని చెప్పారు. టిక్కెట్ రాకపోవడంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఆది నుంచి సీఎం జగన్ అవినీతిపైన, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపైన దండెత్తిన ఆయనకు అటు బీజేపీ గాని, ఇతర పార్టీలు గాని అవకాశం లేకుండా చేయడం దారుణమని అంటున్నారు. నరసాపురం లోక్‌సభ స్థానం పరిధిలో ఆయన అభిమానులు సోమవారం నిరసనలు వ్యక్తం చేసే అవకాశం లేకపోలేదు.

కైకలూరుకు కామినేని !

టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులో భాగంగా కమలం పార్టీకి నరసాపురం పార్లమెంట్, కైకలూరు స్థానాలను కేటాయించారు. కైకలూరులో రాజకీయ అనుభవం వున్న మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గు చూపించింది. మూడు పార్టీల కూటమి ఏర్పడినప్పటి నుంచి డాక్టర్ కామినేని పేరు కైకలూరులో ఫిక్స్ అయినట్లేనని అంతా భావించారు. తాజా సమాచారం మేరకు కామినేని అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేశారు. ఒక దశలో ఏలూరు లోక్‌సభ స్థానం బీజేపీ పక్షాన ఆశించిన తపనా చౌదరిని ప్రత్యామ్నాయంగా కైకలూరు అసెంబ్లీ స్థానానికి వెళతారా అని పార్టీ పెద్దలు కోరారు. అయితే తాను ఎంపీ స్థానంలో మాత్రమే పోటీ చేస్తానని స్పష్టం చేశారు. కాని, టీడీపీ ఏలూరు లోక్‌సభ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.

జనసేన అభ్యర్థులు వీరే..

పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రి అధికారికంగా విడుదల చేసింది. ఇప్పటికే ఆయా అభ్యర్థులను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పిలిచి ఎన్నికల నియమావళిని అందజేసి ప్రచారం చేసుకోవాలని పవన్ ఆదేశించారు. తాజాగా ఉంగుటూరు అసెంబ్లీ స్థానం నుంచి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం నుంచి చిర్రి బాలరాజు, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాసు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, నిడదవోలు నుంచి కందుల దుర్గేష్ పోటీ చేస్తున్నట్లు జాబితా ప్రకటించారు. వీరంతా ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ఉమ్మడి కూటమి అభ్యర్థులుగా ప్రచారంలో తలమునకలై ఉన్నారు. పార్టీ సైతం ఇక అధికారికంగా ప్రకటించడంతో ఉన్న చిక్కులన్నీ వీడినట్లు అయ్యింది. ఓ వైపు బీజేపీ మరోవైపు టీడీపీ, జనసేన తమకు కేటాయించిన స్థానాల్లో అభ్యర్థుల జాబితాను పూర్తిగా ప్రకటించింది.

26, 27 తేదీలలో భువనేశ్వరి పర్యటన

- చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రాణాలు వదలిన కుటుంబాలకు పరామర్శ

ఏలూరు/జంగారెడ్డిగూడెం/కొయ్యలగూడెం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి ఈ నెల 26, 27 తేదీలలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన సమయంలో ఆయన వీరాభిమానులు కొందరు మనోవేదనకు గురై అకాల మరణం చెందారు. వీరిలో జంగారెడ్డిగూడెం మండలం పేరంపేటకు చెందిన భీమడోలు వెంకన్న, కొయ్యలగూడెం మండలం యర్రంపేట, కన్నాయిగూడెం, బయ్యన్నగూడెం గ్రామాల్లో చంద్ర చిన్న కన్నయ్య, డి.వెంకటలక్ష్మి మార్గాని వెంకటేశ్వరరావు ఉన్నారు. వీరి కుటుంబాలను పరామర్శించి, ధైర్యం చెప్పేందుకు 'నిజం గెలవాలి' పేరిట భువనేశ్వరి రానున్నారు. పోలవరంతోపాటు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు నియోజకవర్గాల్లోనూ బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి పరామర్శించనున్నారు. ఈ మేరకు పార్టీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆదివారం ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, టీడీపీ జోన్ 2 ఇన్‌చార్జి మందలపు రవి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, పార్టీ ప్రధాన కార్యదర్శి జగదీష్‌బాబు ప్రకటించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గన్ని

మహేష్‌కుమార్‌ను ఆశీర్వదించండి

ఏలూరు లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్‌యాదవ్‌ను పార్టీ ప్రకటించినందున ఆయనను ఆశీర్వదించాల్సిందిగా టీడీపీ నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహేష్ అప్పనవీడు ఆంజనేయస్వామికి పూజాదికాలు పూర్తి చేసి, ఉదయం పది గంటలకు టీడీపీ ఏలూరు జిల్లా కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని కార్యకర్తలు, నేతలు వివిధ వర్గాల వారిని పరిచయం చేసుకుంటారు. అందరూ మహేష్‌ను కలిసేందుకు వీలుగా ఈ షెడ్యూలు ప్రకటించారు.

కాంగ్రెస్‌లోకి వైసీపీ ఎమ్మెల్యే ఎలీజా



చింతలపూడి, మార్చి 24 : చింతలపూడి వైసీపీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేసి, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఎలీజాకు కాంగ్రెస్ కండువా కప్పారు. వైసీపీలో తనకు జరిగిన అవమానాల నేపథ్యంలో పార్టీ మారుతున్నానని, ఎలీజా చెప్పారు. తాను చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు.



హంస వాహనంపై అమ్మవారి తెప్పోత్సవ దృశ్యం

వైభవంగా పెద్దింటమ్మ తెప్పోత్సవం

కైకలూరు, మార్చి 24: కొల్లేటికోట పెద్దింటమ్మ జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి తెప్పోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కోనేరులో హంస వాహనంపై నిర్వహించిన తెప్పోత్సవానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. కోనేరు చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్‌దీపాలంకరణ ఆకట్టుకుంది. ఉదయం నుంచి భక్తులు వేలాదిమంది తరలిరావడంతో అమ్మవారి దర్శనానికి క్యూలైన్లలో బారులు దీరారు. అమ్మవారికి పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ, ఉచిత ప్రసాదాన్ని కొల్లపర్రుకు చెందిన కనుమూరి రంగరాజు, నాగపార్వతీ దంపతులు అందజేశారు. మహిళలు చలువపందిళ్లలో పాలపొంగళ్లను పొంగించి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. కొంతమంది భక్తులు కోళ్లను, పొట్టేళ్లును మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈవో గోపాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.




ఆలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

వత్తాసు పలికితే వేటు

వైసీపీ నాయకులతో పెంటపాడు ఎస్ఐ కవాతు
టీడీపీ నాయకుల ఫిర్యాదు.. వీఆర్‌కు ఎస్ఐ
నరసాపురంలో ముగ్గురు వలంటీర్ల సస్పెన్షన్

(భీమవరం-ఆంధ్రజ్యోతి)



అధికార వైసీపీకి మద్దతుగా వ్యవహరిస్తున్న అధికారులపై వేటు పడుతోంది. రాజకీయ పక్షాలతో అంటకాగితే చర్యలు తప్ప వంటూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ హెచ్చరించారు. అయినా కొందరు అధికారులు బరితెగిస్తున్నారు. ఎన్నికల శాంతి భద్రతలు అదుపులో ఉండేలా నిర్వహించిన పోలీస్ కవాతులో పెంటపాడు ఎస్ఐ అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించారు. కవాతు సమయంలోనే వారితో ఫోటోలు దిగారు. స్థానిక అధికార పార్టీ ఎంపిటిసిని కవాతు ముందుండి నడిపించారు. అంటే పోలీస్ సైతంఅధికార పక్షానికి అనుకూలంగా ఉందన్న సంకేతలు పంపారు. ఇదే విషయమై తెలుగుదేశం నాయకులు జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో పెంటపాడు ఎస్ఐని విఆర్‌కు పంపారు. అలాగే ఇప్పటికీ కొందరు అధికారులు అధికార పార్టీకి అండగా ఉంటున్నారు. వాలంటీర్ల సేవలను వినియోగించుకుంటున్నారు. ఇంకా వాలంటీర్లు మనుగడులో ఉన్నారన్న సంకేతాలు ప్రజల్లోకి పంపుతున్నారు. సకాలంలో పన్నులు చెల్లించాలంటూ వాలంటీర్లు ఇప్పటికీ తాడేపల్లిగూడెంలో తమ క్లస్టర్ పరిధిలో ఉన్న నివాసితులకు మొబైల్‌లో మెసేజ్‌లు పంపుతున్నారు. అంటే వాలంటీర్లు విధుల్లో ఉన్నట్టు సంకేతాలు పంపుతున్నారు. దీనివల్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధికారులు అండగా ఉంటున్నారన్న సంకేతాలు వెళుతున్నాయి. నర్సాపురంలో ప్రచారంలో పాల్గొన్న ముగ్గురు వాలంటీర్లను విధులనుంచి తొలగించారు. ఆచంట నియోజకవర్గంలో వైసీపీ సోషల్ మీడియా సమన్వయకర్త ఏకంగా వాలంటీర్లతో సమావేశాలు నిర్వహించారు. జిల్లాలో కొందరు వాలంటీర్లు వాలంటీర్లు ఇంకా ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొంటున్నారు. కొందరు సచివాలయ ఉద్యోగులే ప్రభుత్వంపై కృతజ్ఞత చూపాలంటూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వద్దకు వెళ్లి సూచించాలని వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు. ఆ మేరకు గ్రామాల్లో, పట్టణాల్లోనూ పలువురు వాలంటీర్లు అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఉండిలో తొమ్మిది వాలంటీర్లను తొలగించారు. తాడేపల్లిగూడెంలో ఓ మున్సిపల్ అధికారి అధికార పార్టీ అండతో అవినీతికి పాల్పడుతున్నారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లింది. తెలుగుదేశం నాయకులు పక్కా సమాచారంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో సదరు అధికారికి బదిలీ చేయాలని అప్పటి కలెక్టర్ ప్రయత్నాలు చేశారు. తాడేపల్లిగూడెంలో ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించడంలో విఫలమవుతున్నారంటూ ప్రస్తుత కలెక్టర్ సంబంధిత మున్సిపల్ అధికారికి చీవాట్లు పెట్టినట్టు సమాచారం. మొత్తంపైన అధికార పార్టీకి అంటకాగుతున్న ఉద్యోగుల సమాచారాన్ని ఎన్నికల అధికారులు రాబడుతున్నారు. వేటు వేస్తున్నారు.



కోడ్..డోంట్‌కేర్!

ఎన్నికల నియమావళిని కొందరు వలంటీర్లు, ఉద్యోగులు బేఖాతర్ చేస్తున్నారు. ఎన్నికల సంఘం వేటు వేస్తున్నా కోడ్‌ను ఖాతర్ చేయడం లేదు. రెండురోజుల క్రితం ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో తంగెళ్ళమూడి సచివాలయం -2లో పనిచేస్తున్న వలంటీర్ షేక్ సత్తార్ (సర్కిల్‌లో) పాల్గొనడం విమర్శలకు దారి తీసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యాక గత 18వ తేదీ నుంచి ఇప్పటివరకు వివిధ మండలాలకు చెందిన వలంటీర్లు ఉద్యోగం కోల్పోయారు.

- ఏలూరు రూరల్

చెక్ పోస్టుల్లో విస్తృత తనిఖీలు

- ఉమ్మడి పశ్చిమలో 13 చోట్ల ఏర్పాటు
- రూ.50 వేలు మించి రవాణా చేస్తే లెక్కలు చూపాల్సిందే.. లేకుంటే సీజ్
- పన్నులు చెల్లించకపోయినా తప్పని తిప్పలు



కామవరపుకోట మండలం కొత్తూరు వద్ద వాహనాలను తనిఖీ



పెనుమంట్ర మండలంలో వాహనాల తనిఖీ

ఏలూరు క్రైం/ భీమవరం క్రైం, మార్చి 24 : ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఉమ్మడి పశ్చిమ వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు సరిహద్దులైన యలమంచిలి మండలం చించినాడ, పెనుగొండ మండలం సిద్ధాంతం, తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం, భీమవరం మండలం లోసరి, ఆకివీడు మండలం దుంపగడప వద్ద, ఏలూరు జిల్లాలో తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు గ్రామాలైన చింతలపూడి మండలం అల్లిపల్లి, గురుభట్లగూడెం, టి.నరసాపురం మండలం లంకాలపల్లి, జీలుగుమిల్లి మండలం తాటాకులగూడెం, వేలేరుపాడు మండలం మేడేపల్లి, కుక్కునూరు మండలం శ్రీధర వేలేరు, చాట్రాయి మండలం పర్వతపురం, కృష్ణారావు పాలెం వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. పోలీసులతో పాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఏర్పాటు చేసిన సిబ్బంది ఇక్కడ 24 గంటలు గస్తీ నిర్వహిస్తూ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత నగదు, బంగారం రవాణాపై ఆంక్షలు విధించారు. రూ.50 వేలు మించి రవాణా చేయకూడదు. ఒకవేళ దీనికి మించిన సొమ్ము తీసుకు వెళుతూ తనిఖీల్లో బయటపడితే వాటిని స్వాధీనం చేసుకుం టారు. ఆ డబ్బు ఎవరి దగ్గర అయినా అప్పు తీసుకున్నారా, బ్యాంక్‌లో డ్రా చేశారా, వ్యాపారంలో వచ్చిన నగదా అనే విషయాలను బిల్లులు రూపంలో చూపించాలి. లేని పక్షంలో రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో ట్రెజరీ కార్యాలయంలో జమ చేస్తారు. ఒకవేళ ఆ సొమ్ములకు సరైన పన్ను చెల్లించకపోయినా సంబంధిత అధికారులకు పట్టుకున్న అధికారులు లెటర్ ద్వారా తెలియపరుస్తారు. వారం క్రితం భీమవరం మండలం లోసరి చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి కారులో రూ.10 లక్షలు తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ట్రెజరీ కార్యాలయానికి అప్పగించారు. సరైన ఆధారాలు చూపించి నగదు తీసుకుని వెళ్లాలని ఆ వ్యక్తికి స్పష్టం చేశారు. లోసరి చెక్ పోస్టు వద్ద ఎన్నికల కోడ్ రాక ముందే ఇద్దరు వ్యక్తులు విదేశీ మద్యం తరలిస్తూ పట్టుకున్నారు. ఈ నెల 19న ఒక వ్యక్తి ఐదు ఫుల్ మద్యం బాటిళ్లు తరలిస్తూ పట్టుబడ్డాడు. ఇలా పోలీసు తనిఖీల్లో నిత్యం ఎవరో ఒకరు పట్టుబడుతూనే ఉన్నారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, పౌరులకు సంబంధించిన ప్రతి వాహనాన్ని, ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఎవరికీ మినహాయింపు లేదు. ఇప్పటి వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.19.25 లక్షల నగదు సీజ్ చేశారు. మరోవైపు వాహనాలు తనిఖీతో పాటు అనుమానిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్ ఉన్న వారిపై నిఘా పెట్టారు. చెక్ పోస్టులలో వెబ్ కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా కమాండ్ కంట్రోల్ రూం నుంచి మానిటర్ చేస్తున్నారు.

అరాచక పాలన అంతమవ్వాలి

- గోపాలపురం కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు
- ద్వారకాతిరుమల సన్నిధిలో ముగిసిన సంకల్పయాత్ర



ద్వారకా తిరుమల సంకల్పయాత్రలో మద్దిపాటి

ద్వారకాతిరుమల, మార్చి 24: అరాచక, సైకో పాలనను అంతమొందించి సుపరిపాలన ఇచ్చేందుకు చేస్తున్న పోరాటానికి దేవుని ఆశీస్సులు కోరుతున్నానని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. దైవసన్నిధి నుంచి దేవస్థానం వరకూ పేరిట ఆయన తలపెట్టిన సంకల్పయాత్ర నాల్గవ రోజు ఆదివానం శ్రీవారి పాదాల చెంతకు చేరుకోవడంతో ముగిసింది. రాజుపాలెంలో సర్పంచ్ దేవరపల్లి నర్సమాదేవి రాయుడుబాబు ఘనస్వాగతం పలికారు. గౌరీపట్నం నిర్మలగిరి మేరీమాత ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర పలుగ్రామాల మీదుగా ఆదివారం సాయంత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయం వద్దకు చేరుకుంది. స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కోడిగూడెం మాజీ సర్పంచ్ తాండ్ర రాంబాబు టీడీపీలో చేరగా మద్దిపాటి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు లంకా సత్యానా రాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రొయ్యకు.. గడ్డుకాలం!



- ధర పతనం..100 కౌంటు ధర రూ.210
- పెట్టుబడులూ రాక రైతుల ఆవేదన

గిట్టుబాటు ధర కల్పించాలి : ఎం.సుబ్బరాజు



రొయ్యలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు కూడా రాక నష్టాల బారిన పడుతున్నాం. చెరువుల లీజు ధరలు, విద్యుత్ చార్జీలు, మేత ధరలు విపరీతంగా పెరిగాయి. అందుకు తగ్గట్టుగా రొయ్యల ధరలు పెరగక పోగా తగ్గిపోతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన 100 కౌంటు రూ.240కి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

కలిదిండి, మార్చి 24 : రొయ్యల ధరలు పతనమవ్వడంతో పెట్టుబడులు రాక ఆక్వా రైతులు నష్టాల పాలవుతున్నారు. 100 కౌంటు ధర రూ.210కి పడిపోవడంతో రొయ్య సీడ్ సొమ్ములు కూడా రావడం లేదని వాపోతున్నారు. వేసవిలో వనామి సాగుకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు లక్షా యాభై వేల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. శీతాకాలంలో రొయ్యలకు వైరస్ సోకి మృత్యువాత పడడంతో తీవ్రంగా నష్టపోయారు. వేసవి పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. చెరువుల్లో రొయ్యలు 100 కౌంటుకు రాగానే రొయ్యకు వైట్ గట్ వైరస్ సోకడంతో వేలాది చెరువుల్లో రొయ్యలు మృత్యువాత పడుతున్నాయి. రైతులు హడావుడిగా పట్టుబడులు చేయడంతో పెద్ద ఎత్తున మార్కెట్‌కు రొయ్యలు రావడంతో దళారులు సిండికేటుగా దోచేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం 100 కౌంటు ధర రూ.210 ఉండగా, రూ.20 తక్కువకు కొనుగోలు చేస్తున్నారని వాపోతున్నారు. రొయ్యలను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలు లేక రొయ్యలను అయినకాడికి అమ్ముకుని గిట్టు బాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారు. 100 కౌంటు రొయ్యలను రూ.240కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఆ దిశగా ప్రభుత్వ ఆదేశాలను రొయ్యల వ్యాపారులు అమలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఫిషరీష్ ఏడీ చాంద్‌బాషా మాట్లాడుతూ '100 కౌంట్ రొయ్యలను రూ.240కి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఆ దిశగా వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. 100 కౌంటు రొయ్యలను రూ.210 కొనుగోలు చేస్తే రైతులు టోల్ ఫ్రీ నెంబరు 155251 కాల్ చేయాలి. రొయ్యలకు గిట్టుబాటు ధర అమలుపై మత్స్యశాఖ కమిషనర్ సూర్యకుమారికి నివేదిక సమర్పిస్తాం' అని తెలిపారు.

నాణ్యమైన సీడ్ అందించాలి : ఎన్.భగవాన్లు



హేచరీలో నాసిరకం సీడ్‌ను సప్లయి చేయడంతో చెరువుల్లో వేసిన నెలకే వైరస్ సోకి రొయ్యలు మృత్యువాత పడుతున్నాయి. పీసీఆర్ పరీక్షలు కూడా చేయకుండానే నేరుగా సీడ్‌ను విక్రయిస్తున్నారు. నాణ్యమైన రొయ్యల సీడ్‌ను విక్రయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

గ్రామాల్లో పోలీసుల కవాతు



కొయ్యలగూడెంలో పోలీసుల కవాతు

నిడమర్రు/కొయ్యలగూడెం/పెదవేగి, మార్చి 24 : కేంద్రబలగాల సహకారంతో రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని పోలవరం డీఎస్పీ సురేష్‌కుమార్‌రెడ్డి, నిడమర్రు సీఐ కె.సుభాష్, పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం నిడమర్రు మండలం పెదనింద్రకొలను, కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం సెంటర్‌లోనూ, పెదవేగి మండలం పినకడిమి, కొండలరావుపాలెం, రాయన్నపాలెం గ్రామాల్లో ప్రత్యేక దళం పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నామన్నారు.

అల్లూరి బాపినీడు విగ్రహావిష్కరణ

ఏలూరు ఎడ్యుకేషన్, మార్చి 24 :నూతనంగా నెలకొల్పిన సీఆర్ఆర్ విద్యాసంస్థల మాజీ అధ్యక్షుడు, దివంగత అల్లూరి బాపినీడు విగ్రహావిష్కరణ, నూతన భవనాలను ఆఫీస్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఆదివారం సీఆర్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యకమిటీ జనరల్ బాడీ సమావేశం స్థానిక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఎంఆర్‌సీ భవన్‌లో జరిగింది. సీఆర్ఆర్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ అల్లూరి ఇంద్రకుమార్, ఉపాధ్యక్షుడు డాక్టర్ వీవీ బాలకృష్ణారావు, అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ కొడాలి వెంకట సుబ్బారావు, కోశాధికారి చిట్టూరి జానకిరామయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామకోటిలో ఆయుష్ ఉచిత వైద్యశిబిరం

ఏలూరు ఎడ్యుకేషన్, మార్చి 24 :స్థానిక రామకోటి పేరయ్యకోనేరు ప్రాంగణంలో ఆదివారం ఏలూరు ఆయుష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం పరీక్షలు చేసి, అవసరమైన రోగులకు మందులను ఉచితంగా అందజేశామని హాస్పిటల్ మేనేజర్ కాశీనాథ్ తెలిపారు. సోమ, మంగళవారాల్లో కూడా ఈ వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. తొలిరోజున వంద మందికి పరీక్షలు చేశామన్నారు. ఆస్పత్రి వైద్యులు భానుకిరణ్, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎన్నికల నియమావళిని ఉల్లంఘించలేదు'

ఉంగుటూరు,మార్చి 24 : వాటర్ ట్యాంకులకు రంగుల మాటేంటి అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు ఉంగుటూరు రిటర్నింగ్ అధికారి ఖాజావలి వివరణ ఇచ్చారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి వివరణ తీసుకున్నారు. ఈ వార్తలో వున్న రంగులు రాజకీయ పార్టీ గుర్తులు కావని లేత నీలి రంగు, తెలుపు రంగులు అని ఈ విషయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించలేదని వివరణ ఇచ్చారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు : సినీ నటుడు సుమన్



దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న సినీ నటుడు సుమన్

భీమడోలు, మార్చి 24 :విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో గౌరవించబడతారని సినీనటుడు సుమన్ అన్నారు. ఆదివారం గుండుగొలనులోని విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగులకు నెలవారీ బియ్యం, పండ్లను ఆయన అందజేశారు. విఘ్నేశ్వర సంస్థకు ఓ ప్రైవేటు సంస్థ సమకూర్చిన మూడు లక్షల రూపాయల చెక్కును సుమన్ అందజేశారు. అనంతరం సుమన్‌ను గ్రామస్థులు సత్కరించారు. సినీ డైరెక్టర్ తోట రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

జీలుగుమిల్లి, మార్చి 24 : ప్రపంచ టీబీ (క్షయ) వ్యాధి నివారణ దినంలో భాగంగా జీలుగుమిల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి.గాయిత్రి, సీహెచ్‌వో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో క్షయ నివారణపై అవగాహన ర్యాలీ ఆదివారం నిర్వహించారు. రెండు వారాల మించి ఎడతెరిపి లేకుండా పొడి దగ్గు వస్తే క్షయవ్యాధిగా అనుమానించి కళ్లె పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలో గుర్తించి వైద్యం ద్వారా నివారించవచ్చన్నారు. టీబీ పర్యవేక్షకులు రవిరాజు, మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ మంగతయారు, ఫార్మాసిస్ట్ నాగేశ్వరావు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశాలు ఉన్నారు.

రంజాన్ ఉపవాస ప్రార్థనలు

పోలవరం, మార్చి 24 : పోలవరంలో రంజాన్ పవిత్ర ఉపవాస ప్రార్థనలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసం ఆరంభం నుంచి అహెలె సున్నత్ జమాతె మసీదులో ప్రత్యేక నమాజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మసీదు కమిటీ అధ్యక్షుడు ఎం.డి. యాసిన్ షరీఫ్ తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో హిందూ సోదరులు మమేకమై ఉపవాస ప్రార్థనలలో, ఇఫ్తార్‌లో పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని, ఇఫ్తార్‌లో అల్పాహారాలు, పౌష్టికాహారాలు అందిస్తూ సహకరిస్తుంటారన్నారు. నమాజు, ఇఫ్తార్‌లో సుమారు వెయ్యిమంది పాల్గొన్నారు.

'మోదీకి జగన్, చంద్రబాబుకు పవన్ దత్తపుత్రులు'

ఏలూరు కార్పొరేషన్, మార్చి 24 : ప్రధాని మోదీకి సీఎం జగన్, చంద్రబాబుకు పవన్‌కల్యాణ్ దత్తపుత్రులుగా వ్యవహరిస్తున్నారని ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ అన్నారు. ఆదివారం స్థానిక అగ్రహారంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ పవన్ టీడీపీ, బీజేపీలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆంధ్రాకు ప్రత్యేక హోదా, పోలవరం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఐదు గ్యారెంటీ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, కైకలూరు నాయకులు మల్లినేని గాంధీ, నాగరాజుగౌడ్, డి.వి.ఆర్.కె.చౌదరి, సుందరరావు, ఉప్పే రాజకుమార్, వెంకటరత్నం, దువ్వూరి బాబూరావు, తదితరులు ఉన్నారు.



సింగగూడెంలో 1986-87లో టెన్త్ చదివిన విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సింగగూడెం కార్యక్రమంలో సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య

లింగపాలెం, మార్చి 24: లింగపాలెం మండలం ప్రపంచపటంలో నిలిచిపోతుందని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో సత్తా చూపిస్తున్నారని ప్రముఖ సినీదర్శకుడు వీఎన్ ఆదిత్య అన్నారు. సింగగూడెం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో 1986-87లో టెన్త్ చదివిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆ సమయంలో విద్యనేర్పిన గురువులను సన్మానించారు. సినీ దర్శకుడు వీన్ ఆదిత్య మాట్లాడుతూ తాను 20 సినిమాల వరకు దర్శకత్వం వహించానని, కొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయన్నారు. చెన్ను శ్రీనివాస్‌యాదవ్, మాడ కాంతారావు, శ్రీనివాసరావు, స్వర్ణకుమారి, సత్యనారాయణ, వీ.ఎల్.ఎన్ నరసింహం, ప్రభుదాసు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం, మార్చి 24: 1980-83లో కొయ్యలగూడెం కాలేజీలో ఇంటర్ చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానిక రోటరీ పంక్షన్‌హాలులో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించారు. విద్యార్థులు దొమ్మేటి సత్యనారాయణ, రాధికా రత్నశ్రీ, తెన్నేటి మేకల తిలక్, జుంగా నెహ్రూ, సుబ్బారాయుడు, మట్టా ఉమా తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో 1980-83లో ఇంటర్ చదివిన విద్యార్థులు



గుడివాకలంకలో దైవ సందేశమిస్తున్న పాస్టర్ ప్రసాద్, ఏలూరులో ఎల్ఈఎఫ్ చర్చి..సండే స్కూల్ విద్యార్థుల ర్యాలీ, తడికలపూడి మట్టల ఆదివారం ర్యాలీలో పాల్గొన్న ఫాదర్స్, గూటాలలో మట్టలతో బాలల ఊరేగింపు

ఘనంగా మట్టల ఆదివారం

జిల్లావ్యాప్తంగా క్రైస్తవులు 'మట్టల ఆదివారం' ఘనంగా నిర్వహించారు. పట్టణ, గ్రామాల్లోని వీధుల్లో ఈత మట్టలతో ఊరేగింపు నిర్వహించారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

- ఈత మట్టలతో క్రైస్తవుల ర్యాలీలు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

ఏలూరు కల్చరల్/ఏలూరు టూటౌన్, మార్చి 24 : క్రైస్తవుల జయోత్సాహ నినాదాలతో గ్రామాల్లో వీధులు మార్మోగాయి. హోసన్నా జయం.. రాజుల రాజుకే జయం.. క్రీస్తు రాజుకే జయం అంటూ ఈతమట్టలతో ర్యాలీలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పిల్లలు, పెద్దలు వీధుల్లో ఈతమట్టలు, ఫ్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీలు నిర్వహించారు. ఏలూరు రూరల్ మండలంలోని పాలగూడెం, చాటపర్రు, జాలిపూడి, గుడివాకలంక గ్రామాల్లో ఏసుక్రీస్తు లోకరక్షకుడు అని నవజీవన సహవాస సమాజ మందిరం పాస్టర్ ఎం.ఐ ప్రసాద్ అన్నారు. మండలవ్యాప్తంగా మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఏలూరు నగరంలోని సండే స్కూల్ విద్యార్థులు, యవ్వనస్తులు నగర వీధుల్లో ఈతమట్టలకు పువ్వులు ధరించి తిరిగారు. విద్యార్థులు చక్కని నాటికలతో, యవ్వనస్తులు ప్రత్యేక గీతాలతో అలరించారు. పాస్టర్లు, బ్రదర్లు మట్టలాధివారం యొక్క విశిష్టతను తెలియజేశారు. నగరంలో ఆర్‌సీఎం, సీఎస్ఐ, ఎల్ఈఎఫ్, బాప్టిస్టు, పెంతికోస్తు, సాల్వేషన్ ఆర్మీ, మన్నా చర్చ్, ఐసీఎం, చర్చ్‌ఆఫ్ క్రైస్ట్ తదితర చర్చిలలో మట్టలాధివారం ఆరాధనలు జరిగాయి. ఎల్ఈఎఫ్ చర్చిలో బ్రదర్ సురేష్‌మార్కస్, ఆర్‌సీఎం కథోలిక పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర అమలోద్భవి కెతడ్రల్ దివ్యబలిపూజ నిర్వహించి మట్టలాదివారం ప్రత్యేక సందేశాన్ని వినిపించారు. ఐసీఎం చర్చిలో బిషప్ మోస్ట్ రెవరెండ్ జాన్‌ఎస్‌డీ రాజు దైవసందేశం అందించారు. మన్నా చర్చిలో బిషప్ ఎలీషారాజు పాస్టర్ జ్యోతిరాజు మట్టలాదివారం విశిష్టత వివరించారు.

- పోలవరం/టి.నరసాపురం/బుట్టాయగూడెం, మార్చి 24 : పోలవరం మండలంలో గూటాల, కొత్తపట్టిసీమ, పట్టిసీమ, కృష్ణారావుపేట, ప్రగడపల్లి, పోలవరం, ఎల్లండీపేట గ్రామాల్లో చర్చిలలో ఫాదర్లు, సంఘ కాపరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొత్తపేట కర్మేలు ప్రార్థనా మందిరం ఫాదర్ రెవరెండ్ పీజే సుధాకర్, సీయోను చర్చి ఫాదర్ రెవరెండ్ నిమ్మకూరి డేవిడ్ రాజు మాట్లాడుతూ యేసు నందు నిద్రించిన వారు ధన్యులని వారి ఆత్మలు యేసు ఆత్మ చేత పరిశుద్ధమవు తాయన్నారు. టి.నరసాపురం మండలం, టి.నరసాపురం పంచాయతీ ప్రకాశ్‌నగర్‌లో గల షాలేము ప్రార్థన మందిరంలో మట్టల ఆదివారం ఘనం నిర్వహించారు. ఫైర్ ప్రేయర్ టీం సభ్యులు జి.జ్ఞాన్‌రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుట్టాయగూడెం మండలం బుట్టాయగూడెం సెయింట్ మార్క్సు లూథరన్ దేవాలయం సంఘకాపరి పాస్టర్ రెవరెండ్ ఎంఏ ఆమెన్ ఆధ్వర్యంలో మట్టలాదివారం నిర్వహించారు.
- చింతలపూడి/కామవరపుకోట, మార్చి 24 : చింతలపూడి మండలం బోయగూడెం చర్చి పరిధిలో క్రైస్తవులు చార్లెస్ నగర్‌నుంచి మట్టలతో ప్రదర్శన జరుపుతూ బోయగూడెం చర్చివరకు ప్రదర్శన జరిపారు. ఫాదర్ కామా మార్కు మట్టల ఆదివారం విశేషాలను భక్తులకు వివరించారు. కామవరపుకోట మండలం తడికలపూడిలో ఫాదర్స్ దోమతోటి నతానియేలు, నెల్లిజార్జి, మాజీ సర్పంచ్ మేరుగు సుందరరావు, సంఘ పెద్దలు, దళం సభ్యులు, క్రైస్తవ సహోదరులు మట్టలతో గ్రామంలో ఊరేగింపును క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ జరిపారు.
- పెదవేగి/పెదపాడు/దెందులూరు, మార్చి 24 : పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవ విశ్వాసులు చర్చిలలో ప్రార్థనలు జరిపి, ఈతమట్టలు చేతపట్టి వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. క్రీస్తురాజుకు జై, యూదుల రాజు దావీదుకు జై అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. పెదపాడు మండలం పునుకొల్లు గ్రామ సీఎస్ఐ చర్చిలో మహిళలు, చిన్నారులు ఈత కొమ్మలకు పూలు గుచ్చి దేవుని స్తుతిస్తూ గ్రామంలో పాదయాత్ర చేశారు. దెందులూరు మండలం పోతునూరు, దోసపాడు పరిధిలో ఫాదర్ పరిశే డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో క్రైస్తవులు మట్టలతో ర్యాలీ నిర్వహించారు. దెందులూరు ఆర్‌సీఎం పాదర్ అమాస్ రాజా ఆధర్వ్యంలోను క్రైస్తవలు మట్టలతో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

టీడీపీ ఏలూరు అసెంబ్లీ ఇన్‌చార్జి బడేటి చంటి

ఏలూరుటూటౌన్, మార్చి 24: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి విజయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బడేటి రాధాకృష్ణయ్య(చంటి) అన్నారు. బడేటి క్యాంపు కార్యాలయంలో 9, 15, 30, 13 డివిజన్ల నుంచి వైసీపీ కార్యకర్తలు చంటి సమక్షంలో పార్టీలో చేరారు. వైసీపీ కార్యకర్తలు ఎం.రాఘవమ్మ, బాలకృష్ణ, ఎం.రమేష్, లోకేష్, శంకరయ్యలతో పాటు వందలాది మంది పార్టీలో చేరారు. చోడే వెంకటరత్నం, మారం హనుమంతరావు, రాజేశ్వరరావు పాల్గొన్నారు.



ఏలూరులో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు, చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, మఠంగూడెంలో రోషన్‌కుమార్ ప్రచారం

టీడీపీలో చేరిన బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

ఏలూరు రూరల్, మార్చి 24: గత ఎన్నికల్లో వైసీపీ విజయంలో కీలకపాత్ర పోషించిన బ్రాహ్మణసంఘాల ప్రతినిధులు ఆదివారం ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరి మద్దతు ప్రకటించారు. ఏలూరు జిల్లా నుంచి రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సత్యవాడ దుర్గాప్రసాద్, రాష్ట్ర బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్.బి.ఎస్ శర్మ, అర్చక పురోహిత సంఘ గౌరవాధ్యక్షుడు నరసింహమూర్తి, టీడీపీ బ్రాహ్మణ సాధికారిత రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరామ్‌ప్రసాద్, ఇతర జిల్లాల నుంచి టీడీపీ రాష్ట్ర ఇన్‌చార్జి పీడీ జనార్దన్ నేతృత్వంలో చంద్రబాబును కలిసి పార్టీలో చేరారు. అనంతరం బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.

మఠంగూడెంలో రోషన్‌కుమార్ పర్యటన

లింగపాలెం, మార్చి 24: మఠంగూడెం గ్రామంలో చింతలపూడి నియోజక వర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను గ్రామస్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం గంజాయికి, మాదకద్రవ్యాలకు అడ్డాగా మారిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిందని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకుల భూదాహానికి బలైన బాలసుబ్బా రావు కుటుంబానికి నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు గరిమెళ్ళ చలపతిరావు, జాస్తి శ్రీనివాసరావు, పిల్లల శ్రీనివాసయాదవ్, తాళం సోమ్‌బాబు, మురళీ, పండు తదితరులు పాల్గొన్నారు.

- మఠంగూడెంలో టీడీపీ మండల అధ్యక్షుడు గరిమెళ్ల చలపతిరావు విలేకరులతో మాట్లాడుతూ ఓ వైసీపీ నాయకుడు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడిని, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణను విమర్శించడం తగదన్నారు. తొలుత వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి పనులు చూపించాలని విమర్శించారు. ప్రతి గ్రామంలోనూ ఓ బిల్డింగ్‌ను కట్టి దానిని మళ్లీమళ్లీ ప్రారంభోత్సవాలు చేస్తూ అదే అభివృద్ధి అని చెబితే జనం నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం : ధర్మరాజు

ఉంగుటూరు, మార్చి 24 : వైసీపీ పాలనలో సంక్షేమం పేరుతో మోసం, అభివృద్ధి శూన్యం అని నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు విమర్శించారు. ఆదివారం కాగుపాడు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల ప్రచారం జరిపారు. ఎస్సీ యూత్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచి కడియాల రవిశంకర్ నేతృత్వంలో భారీ కేక్‌ను కట్ చేశారు. కూటమి నాయకులు భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షుడు గన్ని గోపాలం, కడియాల రవిశంకర్, జనసేన మండల నాయకులు పంది రాంబాబు,ఉంగుటూరు సర్పంచి బండారు సింధుమధు, ఉన్నమట్ల సునీత, యెగ్గిన శ్యామల, బొడ్డు శాంతకుమారి పాల్గొన్నారు.

- జనసేనలో చేరికలలో భాగంగా చేబ్రోలు ఉపసర్పంచ్ భర్త పడాల తాతాజి, ఆకుల శ్రీనులతో పాటు అభిమానులు జనసేనలోకి చేరారు.



జనసేనలో చేరిన చేబ్రోలు వైసీపీ నాయకులు

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పాతూరి విజయకుమార్, సర్పంచ్ రాందే లక్ష్మీసునీత, మాజీ సర్పంచ్ రాందే రాజారావు, బొమ్మిడి అప్పారావు, గ్రామ జనసేన అధ్యక్షుడు నగరపాటి ఫణీంద్ర పాల్గొన్నారు.

'తపన చౌదరికి ఎంపీ సీటు కేటాయించాలి'

ఏలూరుటూటౌన్, మార్చి 24: ఏలూరు పార్లమెంటు సీటు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా గారపాటి సీతారామాంజనేయ చౌదరికి కేటాయించాలని బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఆదివారం జిల్లా బీజేపీ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఏలూరు జిల్లాలో బీజేపీ గారపాటి చౌదరి ఆధ్వర్యంలో బలమైన శక్తిగా ఎదిగారన్నారు. తపనా ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందించారన్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వం పునఃరాలోచించి చౌదరికి అవకాశం కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్‌కిషోర్, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు నిర్మలకిషోర్, కృష్ణప్రసాద్, శరణాల మాలతిరాణి, నడపన దానబాస్కర్, సత్యనారాయణ, చైతన్య, ఏసు, వరప్రసాద్, గాది రాంబాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆస్తులకు రక్షణ లేదు : నాగరాజు

ఏలూరుటూటౌన్, మార్చి 24: వైసీపీ ప్రభుత్వంలో బీసీల ఆస్తులకు రక్షణ లేదని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వానపల్లి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బడేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం బడేటి చంటిని కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లా మాధవరం గ్రామంలో వైసీపీ వేధింపులకు చేనేత కార్మికులు పాల సుబ్బారావు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. చేనేత కార్మికుల భూములను వైసీపీ గుండాలు మూడు ఎకరాల భూమిని బంధువుల పేరుతో మార్పించుకున్నారన్నారు. ఈమేరకు సుబ్బారావు ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. చేనేత కార్మికులంతా వైసీపీని భూస్థాపితం చేయ్యకపోతే భవిష్యత్తు ఉండదన్నారు. ఆత్మహత్యకు కారకులైన వీఆర్వో, ఆర్ఐ, ఆర్‌డీవోలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు.

హెచ్‌సీ సీతయ్యకు పదవీ విరమణ సత్కారం

ఏలూరు క్రైం, మార్చి 24 : ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించే పోలీస్ శాఖలో పనిచేయడం ఎంతో అదృష్టమని ఏలూరు సీసీఎస్ సీఐ సీహెచ్‌వీ మురళీకృష్ణ అన్నారు. ఏలూరు సీసీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న చీదరబోయిన సీతయ్య ఈనెల 31వ తేదీన స్వచ్ఛంద పదవి విరమణ చేయబోతున్నారు. ఈనేపథ్యంలో ఆయనకు ఆదివారం రాత్రి ఏలూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా సీతయ్యను స్టేషన్ సిబ్బంది దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



విశ్వబ్రాహ్మణ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

ఉంగుటూరు, మార్చి 24 : రాజకీయంగా ఎదిగేందుకు విశ్వబ్రాహ్మణ సామాజికవర్గం ఐకమత్యంగా ఉండాలని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శివకేశవరావు అన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు నక్కా చైతన్య శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఉంగుటూరు మండల నూతన కార్యవర్గ సమావేశంలో 19 మందితో కూడిన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. నూతన మండల అధ్యక్షుడిగా అనుపోజు వీరవెంకట బ్రహ్మం, గౌరవాధ్యక్షుడిగా కవులూరి అప్పారావు, ఉపాధ్యక్షుడిగా యర్రోజు సుబ్బయ్యచారి, కోశాధికారిగా పుల్లూరి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అరిపాక వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బాణాల శ్రీనివాసాచార్యులు ప్రమాణం చేశారు.

'సమ్మె కాలపు వాగ్దానాలు నెరవేర్చాలి'

ఏలూరుటూటౌన్, మార్చి 24 : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల కోసం 42 రోజుల పాటు చేపట్టిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణం నెరవేర్చాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భారతి డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కె.విజయలక్ష్మి, శ్రావణి, లక్ష్మీపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణంపై అధికారుల విచారణ

పెదపాడు, మార్చి 24 : ఎన్నికల కోడ్ సమయంలో కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీకి వెళ్లే రహదారిని గ్రావెల్‌తో అభివృద్ధి చేస్తున్నారంటూ అందిన ఫిర్యాదుపై ఎంపీడీవో తేజరతన్, గ్రామ కార్యదర్శి ఫణిరాజకుమారితో కలిసి రోడ్డు నిర్మాణ పనులు జరిగిన ప్రాంతానికి వెళ్లి ఆదివారం విచారణ నిర్వహించారు. రహదారి గోతులమయంగా ఉండడంత స్థానిక నివాసితులు కొంతమంది వారి సొంత ఖర్చుతో గ్రావెల్ వేయించుకున్నట్టు గ్రామ కార్యదర్శి ఫణిరాజకుమారి తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరుపుతామని ఎంపీడీవో తెలిపారు. ఎస్ఐ శుభశేఖర్‌తో పాటుగా ఎన్నికల నిఘా అధికారులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

భీమడోలు, మార్చి 24 :ఏలూరు ఆర్డీవో, ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఖాజావలి ఆధ్వర్యంలో ఆదివారం భీమడోలు చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నగదు, బహుమతులు, రవాణా తదితర అంశాలపై తనిఖీలు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. సుమారు వంద వాహనాలను తనిఖీలు చేశామని వాహనదారులందరూ నిబంధనలు పాటించాలని సూచించారు. రూ.50 వేలు కంటే ఎక్కువ నగదు తరలిస్తే అనుమతి పత్రాలు లేకుంటే సొమ్మును స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. భీమడోలు సీఐ రవికుమార్, ఏఎస్ఐ సుధాకర్, తహసీల్దార్ వరహాలయ్య, ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

కొత్తూరు ఆర్అండ్‌బీ బంగ్లా సమీపంలో..

కామవరపుకోట, మార్చి 24 : ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అక్రమ రవాణాలు జరగకుండా తడికలపూడి పోలీసులు, రెవెన్యూ ఎన్నికల అధికారి ఎం.డి.మొహిద్దీన్, ఎన్నికల అధికార, ఉద్యోగులు ఆదివారం కొత్తూరులోని ఆర్అండ్‌బి బంగ్లా సమీపంలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద పలు వాహనాలను తనిఖీ చేశారు. ఆటోలు, చిన్నకార్లను సమగ్రంగా పరిశీలించారు. తడికలపూడి ఎస్ఐ జయబాబు, ఎన్నికల అధికారి మొహిద్దీన్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

పెదవేగి, మార్చి 24 : ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా యువత సహకరించాలని పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం కూచింపూడిలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రామాలు ప్రశాంతంగా ఉంటేనే ఓటర్లు స్వేచ్ఛగా ఓటే వేయడానికి వస్తారని, తద్వారా పోలింగ్ శాతం పెరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో వివాదాల్లో చిక్కుకుంటే వారి భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే సమయంలో ఒకింత జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు.

క్రైం వార్తలు

వివాహానికి వెళుతూ.. ఒకరి మృతి

జంగారెడ్డిగూడెం, మార్చి 24 :రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలివి.. మండలంలోని నాగులగూడెంకు చెందిన జంపన శ్రీనివాసరావు(30)ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం బుట్టాయగూడెం మండలం గంగవరంలో జరిగే వివాహ వేడుకలో పాల్గొనేందుకు బైక్‌పై బయల్దేరిన అతడు మార్గమధ్యలో స్థానిక పారిజాత గిరి నేషనల్ హైవే వద్ద కొయ్యలగూడెం నుంచి జీలుగుమిల్లి వైపు వెళ్లే ఐసర్ వ్యాన్ ఢీ కొట్టడంతో తలకు తీవ్రగాయమై ఘటన స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటన స్థలాన్ని ఎస్ఐ జ్యోతిబస్ పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఆరుగురి జూదరుల అరెస్ట్ .. రూ.47 వేలు స్వాధీనం

ఉంగుటూరు,మార్చి 24 : ఉంగుటూరు మండలం నాచుగుంట శివారులో చేబ్రోలు పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.47,090 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ మణికుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

ఏలూరు క్రైం, మార్చి 24 : వట్లూరు రైల్వే ఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంపై ఏలూరు త్రీటౌన్ సీఐ వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు. మద్యం మత్తులో అతి వేగంగా కారు నడుపుతూ వచ్చి ఎదురుగా వస్తున్న కారును ఢీ కొనడంతో ముగ్గురు తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై ఏలూరు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

టి.నరసాపురం, మార్చి 24 : నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్ఐ డి.దుర్గా మహేశ్వరరావు తెలిపారు. కృష్ణాపురం గ్రామంలో ఓ వ్యక్తి సారా విక్రయిస్తున్నారనే సమాచారంతో ఆదివారం సిబ్బందితో దాడి చేసి 20 లీటర్లు స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు.



రెడ్డిగణపవరంలో కనకదుర్గమ్మ, సారె సమర్పించిన భక్తులు

వైభవంగా కనక దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బుట్టాయగూడెం, మార్చి 24 : రెడ్డిగణపవరంలో కనకదుర్గమ్మ అమ్మవారి నూతన దివ్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆదివారం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండార్లగూడెం నుంచి భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ, బట్టలు, పండ్లు, స్వీట్లతో సారెను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు.

రాట్నాలమ్మవారికి ప్రత్యేక పూజలు

పెదవేగి : రాట్నాలకుంట రాట్నాలమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పాలపొంగలిని నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి లలితా సహస్రనామ దేవీ ఖడ్గమాలార్చన పూజలు నిర్వహించారు.

జనార్దనస్వామి రథోత్సవం

ఏలూరుకార్పొరేషన్ : అగ్రహారంలో గల జనార్దనస్వామి, రంగనాయక స్వామివార్ల తిరు కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తాయార్లతో జనార్దనస్వామి, రంగనాయక స్వామివార్లు రథంపై ఊరేగింపు జరిపారు. తొలుత ఆలయం వద్ద రాజ్యలక్ష్మి తాయార్ల సేవా కమిటీ వారిచే 108 కలశ క్షీర తిరుమంజనాన్ని నిర్వహించారు.

బంగారమ్మపేట రామాలయంలో ప్రత్యేక పూజలు

పోలవరం, మార్చి 24 :పట్టిసీమ పంచాయతీ బంగారమ్మపేటలో రామాలయ పునర్నిర్మాణం, ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం ఉదయం గణపతి పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ర్యాలి భావన్నారాయణ శేఖరశర్మ ఆధ్వర్యంలో సాయంత్రం సీతారాముల పవళింపు సేవ, చతుర్వేస్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, గోపూజ, మండప ఆరాధన, శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, హారతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పట్టిసీమ సర్పంచ్ సబ్బారపు శ్రీరామ్మూర్తి, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

- భీమడోలు : భీమడోలులో పార్వతీ సమేత భీమేశ్వరస్వామి, వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివార్లకు త్రిశూల శ్రీచక్ర మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలోని త్రిశూలేశ్వర, సుదర్శనుల విగ్రహాలను భక్తులతో కలిసి గోదావరి కాలువకు ఊరేగింపుగా వెళ్లి స్వామి వార్లకు శ్రీచక్ర స్నానాలను ఆచరించారు.
- ఏలూరుకార్పొరేషన్ : స్థానిక ఆదివారపుపేటలోని షిరిడీ సాయి ప్రేమ మందిర్ పంచమ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం సాయి భక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం బాబా వారికి పుష్పాభిషేకాన్ని నిర్వహించారు. ఆదివారపుపేటకు చెందిన కోలాట బృందం ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. సోమవారంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్త ఇసుకపల్లి తాతారావు తెలిపారు.
- ఏలూరుకార్పొరేషన్ : స్థానిక పత్తేబాదలోని గ్రామదేవత గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత విఘ్నేశ్వరపూజ నిర్వహించి పుట్టింటివారి తరపున కుర్మావారు, అత్తింటి వారైన ములకల వారు, భక్తులచే సహస్ర నామార్చన, శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన జరిపారు.